ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పాల్గొని అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు ప్రస్తావిస్తారు.

**2.** అంతర్జాతీయ స్థాయిలో నమ్మకమైన, సులభతరమైన, పరస్పర అనుసంధానంతో కూడిన డిజిటల్ పరిష్కారాలను అందించడంలో భారత్ కు సామర్థ్యం ఉందని వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

**3.** దేశవ్యాప్తంగా ఖరీఫ్ 2026 సీజన్ సన్నద్ధతపై వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ సమీక్షించారు.

**4.** ఫిఫా (FIFA) ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో ఈ రోజు ఫ్రాన్స్, సెనెగల్, నార్వే, ఇరాక్ జట్లు తలపడనున్నాయి.

------------------------------

**REV EVE PM G7 VISIT:** జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఫ్రాన్స్ దేశంలోని ఎవియన్ నగరానికి చేరుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సు నిన్ననే ప్రారంభమైంది. ఎవియన్ చేరుకున్న అనంతరం ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. ప్రపంచ నేతలతో చర్చలు జరిపేందుకు, కీలక అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకునేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. మరింత స్థిరమైన, సంపన్నమైన భూగోళం కోసం సామూహిక ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడానికి భారతదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. అంతకుముందు , ఎవియన్ వెళ్లే మార్గంలో ప్రధానమంత్రి స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో దిగారు. విమానాశ్రయంలో ఆయనకు స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ ఘన స్వాగతం పలికారు. ఇరు దేశాల నేతలు పరస్పరం ఆత్మీయ కుశలప్రశ్నలు వేసుకుని, భారత్-స్విట్జర్లాండ్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే తమ నిశ్చయాన్ని చాటారు. ఈ సంక్షిప్త సమావేశం

అనంతరం, జెనీవా నుండి దాదాపు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎవియన్‌కు ప్రధాని మోదీ బయలుదేరి వెళ్లారు. జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ వరుసగా పాల్గొనడం ఇది ఏడవసారి కాగా, ఈ వేదికపై భారతదేశం భాగస్వామ్యం కావడం ఇది 13వ సారి. ఈ సదస్సులో భారత్ నిరంతరం భాగస్వామి కావడం అనేది.. ప్రధాన అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించడంలో, అలాగే శాంతి, భద్రత, స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని పెంపొందించే దిశగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ప్రయత్నాలకు తన వంతు సహకారాన్ని అందించడంలో దేశం యొక్క పెరుగుతున్న పాత్రను ప్రతిబింబిస్తుంది. ప్రపంచ వేదికపై గ్లోబల్ సౌత్ ( అభివృద్ధి చెందుతున్న దేశాల) స్వరాన్ని, వారి ఆందోళనలను ప్రధానమంత్రి బలంగా వినిపిస్తారని భావిస్తుండటంతో భారతదేశానికి ఈ సదస్సు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ సాయంత్రం ప్రధానమంత్రికి అధికారికంగా స్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత, "కొత్త భాగస్వామ్యాల ఏర్పాటు అంతర్జాతీయ సంఘీభావ పునర్నిర్మాణం" అనే అంశంపై జరిగే ఉన్నత స్థాయి వర్కింగ్ సెషన్‌లో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సమావేశంలో జీ7 దేశాల నేతలు, భాగస్వామ్య దేశాల అధినేతలు, ప్రపంచ బ్యాంక్ ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఉన్నతాధికారులు ఒకచోట చేరనున్నారు. ఈ సదస్సు వేదికగా కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌లతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. అనంతరం ఈ రాత్రి అధ్యక్షుడు మాక్రాన్ ఇచ్చే అధికారిక విందులో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రేపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ జరపబోయే భేటీ అత్యంత కీలకమైనదిగా భావిస్తున్నారు. ఇరు దేశాల మధ్య వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఈ ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

**NSD**

--------------------------------

**EVIAN G7 SUMMIT:** జి-7 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఉక్రెయిన్ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని మార్చేందుకు అమెరికా మిత్రదేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. నాలుగు సంవత్సరాలకు పైగా సాగుతున్న ఈ ఘోర యుద్ధాన్ని సదస్సు ప్రధాన ఎజెండాలోకి తీసుకురావాలని అవి పట్టుబడుతున్నాయి. ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతును కొనసాగించేలా, అలాగే

శాంతి ఒప్పందానికి వచ్చేలా రష్యాపై ఒత్తిడి పెంచేలా ట్రంప్‌ను ఒప్పించేందుకు తాను ప్రయత్నిస్తానని సదస్సు ఆతిథ్య దేశమైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రకటించారు. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా.. ఉక్రెయిన్‌కు సహాయాన్ని తగ్గించిన నేపథ్యంలో, ప్రస్తుతం ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాలే కీవ్‌కు సైనిక, ఆర్థిక రంగాలలో అతిపెద్ద మద్దతుదారులుగా మారాయి.

**NSD**

-------------------------------

**GOYAL - FRANCE UPI:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఫ్రాన్స్‌లోని ప్రముఖ నగరమైన నీస్ మాస్సేనా ( Nice Massena)లో భారతదేశ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI) సేవలను ప్రారంభించారు. ఈ విషయాన్ని ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడిస్తూ.. భారతదేశపు అంతర్జాతీయ స్థాయి డిజిటల్ చెల్లింపుల వేదికను ఫ్రాన్స్‌లోని ఒక ప్రముఖ రిటైల్ కేంద్రానికి పరిచయం చేయడం అనేది, యూపీఐ ప్రపంచవ్యాప్త విస్తరణలో మరొక కీలకమైన మైలురాయి అని అభివర్ణించారు. అంతర్జాతీయ స్థాయిలో నమ్మకమైన, సులభతరమైన, పరస్పర అనుసంధానంతో కూడిన డిజిటల్ పరిష్కారాలను అందించడంలో భారతదేశానికి ఉన్న సామర్థ్యాన్ని ఈ చొరవ చాటిచెబుతోందని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ సరికొత్త సేవలు భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక బంధాలను మరింత బలోపేతం చేస్తాయని, అలాగే ఇరు దేశాల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్య లక్ష్యాలను, ఇది ప్రతిబింబిస్తోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

**NSD**

-------------------------------

**SHIVRAJ – KHARIF:** కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు న్యూఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, దేశవ్యాప్తంగా ఖరీఫ్ 2026 సీజన్ సన్నద్ధతపై సమగ్రంగా సమీక్షించారు. రానున్న కాలంలో ఎదురయ్యే అవకాశం ఉన్న ఎల్ నినో (El Niño) పరిస్థితుల నేపథ్యంలో, పత్తి ఉత్పత్తిని పెంచడం, పప్పుధాన్యాల సాగులో స్వయంసమృద్ధిని సాధించడం, తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాల కోసం ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేయడంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో రైతుల

ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఖరీఫ్ సీజన్‌లో తలెత్తే ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుండైనా వ్యవసాయాన్ని, రైతులను రక్షించడానికి అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకోవడంపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తక్కువ లేదా అసమాన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న జిల్లాల్లో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులను ఆదేశించారు.

**NSD**

--------------------------------

**PHARMACOPOEIA - WHO MEETING:** భారతీయ వైద్య విధానం హోమియోపతి ఫార్మాకోపియా కమిషన్ ( PCIM&H), చైనాలో ఈ రోజు నుండి ప్రారంభమైన 5వ ప్రపంచ ఆరోగ్య సంస్థ ( WHO) అంతర్జాతీయ హెర్బల్ ఫార్మాకోపియా అభివృద్ధి నిపుణుల సమావేశంలో పాల్గొంటోంది. మూలికా ఔషధాల అంతర్జాతీయ ప్రమాణాలపై చర్చించేందుకు డబ్ల్యూహెచ్ఓ సభ్య దేశాల నుండి విచ్చేసిన ప్రముఖ నిపుణులు ఈ సదస్సులో ఒకచోట చేరనున్నట్లు ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పిసిఐఎమ్ అండ్ హెచ్ ( PCIM&H) డైరెక్టర్ డాక్టర్ రమన్ మోహన్ సింగ్ నిపుణుడైన సభ్యుడిగా మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సాంప్రదాయ, మూలికా వైద్య రంగంలో భారతదేశానికి పెరుగుతున్న నాయకత్వ పాత్రను సాక్ష్యాధారాలతో కూడిన అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణను పెంపొందించడంలో దేశానికి ఉన్న నిశ్చయాన్ని ఈ చొరవ ప్రతిబింబిస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. నాణ్యత, భద్రత, స్వచ్ఛత పరంగా భారతీయ సాంప్రదాయ వైద్య ప్రమాణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అనుసంధానం చేయడానికి, అలాగే ప్రపంచవ్యాప్త ఫార్మాకోపియాలతో సమన్వయం సాధించడానికి ఇది ఒక కీలక అడుగు అని ఆయుష్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

--------------------------------

**NEET**

ఈ నెల 21వ తేదీన జరగనున్న 'నీట్' (NEET) యూజీ 2026 పునఃపరీక్ష నేపథ్యంలో.. ప్రభుత్వం ఆన్‌లైన్ మెసేజింగ్ సోషల్ మీడియా యాప్ 'టెలిగ్రామ్'పై ఈ నెల 22వ తేదీ వరకు ఆంక్షలు విధించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) స్వాగతించింది. ఈ నెల 30వ తేదీ

వరకు టెలిగ్రామ్ ప్లాట్‌ఫారమ్‌లో ఇప్పటికే పోస్ట్ చేసిన సందేశాలను సవరించే (Message-editing) ఫీచర్‌ను కూడా నిలిపివేయాలని సదరు సంస్థను ఆదేశించినట్లు ఎన్‌టీఏ ఒక ప్రకటనలో వెల్లడించింది.

**NSD**

--------------------------------

**HOME CENSUS:** జనగణన (సెన్సస్) 2027 మొదటి దశలో భాగంగా.. హిమాచల్ ప్రదేశ్‌లో స్వయం-నమోదు (Self-Enumeration) గడువు ముగియడంతో, ఈ రోజు నుండి గృహాల జాబితా నమోదు గృహ గణన (Houselisting and Housing Census - HLO) క్షేత్రస్థాయి పరిశీలనలు ప్రారంభమయ్యాయి. గణనదారులు (Enumerators) చేపట్టే ఈ ఇంటింటి సర్వే వచ్చే నెల 15వ తేదీ వరకు రాష్ట్రంలో కొనసాగుతుందని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా, కేరళ నాగాలాండ్ రాష్ట్రాలలో స్వయం-నమోదు ప్రక్రియ ఈ రోజు ప్రారంభమైందని, ఇది ఈ నెల 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

**NSD**

--------------------------------

**DDWS-PEYJAL SAMVAD:** కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖ (DDWS) ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 9వ 'జిల్లా కలెక్టర్ల పేయ్‌జల్ సంవాద్' (Peyjal Samvad) కార్యక్రమాన్ని నిర్వహించింది. జల్ జీవన్ మిషన్ (JJM) 2.0 అమలును వేగవంతం చేయడం, అలాగే ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడంపై చర్చించేందుకు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జల్ జీవన్ మిషన్ సీనియర్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, డిప్యూటీ కమిషనర్లు, మిషన్ డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

--------------------------------

**EVE. FIFA WORLD CUP:** ఫిఫా (FIFA) ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో ఈ రాత్రి అమెరికాలోని న్యూజెర్సీలో జరగబోయే గ్రూప్-ఐ (Group I) హోరాహోరీ పోరులో ఫ్రాన్స్, సెనెగల్ దేశాలు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి పన్నెండు గంటల ముప్పై నిమిషాలకు (12:30 AM IST) ప్రారంభం కానుంది. ఇదే గ్రూప్‌నకు చెందిన మరో మ్యాచ్‌లో నార్వే,

ఇరాక్ జట్లు బోస్టన్ స్టేడియంలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున మూడు గంటల ముప్పై నిమిషాలకు (3:30 AM IST) ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------------

**REV EVE PM G7 VISIT:** Prime Minister Narendra Modi arrived in the French city of Evian today on a two-day visit to participate in the G7 Summit, which got underway yesterday. ***After arrival in Evian the Prime Minister, in a social media post, said that he is looking forward to engaging with world leaders and exchanging views on key global issues. He added that India remains committed to advancing collective efforts for a more sustainable and prosperous planet.*** Earlier, the Prime Minister landed in Geneva, Switzerland, en route to Evian. He was received at the airport by Swiss President Guy Parmelin. The two leaders exchanged warm greetings and reaffirmed their commitment to further strengthening the India-Switzerland partnership. Following the brief interaction, PM Modi proceeded to Evian, located about 45 kilometres from Geneva. This is PM Modi's seventh consecutive appearance at the G7 Summit and India's 13th participation in the forum. India's continued presence at the Summit reflects its growing role in addressing major global challenges and contributing to international efforts aimed at promoting peace, security, sustainable development and economic growth. The Summit assumes added significance for India, as the Prime Minister is expected to amplify the voice and concerns of the Global South on the world stage. French President Emmanuel Macron will formally welcome the Prime Minister this evening. Thereafter, PM Modi will participate in a high-level working session on the theme, "Forging New Partnerships and Rebuilding International Solidarity". The session will bring together leaders of the G7 countries, partner nations, and senior representatives of the World Bank and the African Development Bank. On the sidelines of the Summit, the Prime Minister is scheduled to hold bilateral meetings with Canadian Prime Minister Mark Carney, United Kingdom Prime Minister Keir Starmer, and President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan. Later tonight, he will attend a gala dinner hosted by President Macron. A key engagement during the visit will be PM Modi's meeting with US President Donald Trump tomorrow. The two leaders are expected to discuss ways to further strengthen bilateral cooperation across sectors. They are also likely to exchange views on important regional and global developments of mutual interest.

**EVIAN G7 SUMMIT:** US allies at the Group of Seven summit of major industrialised nations worked today to push the war in Ukraine back up the

agenda of President Donald Trump after more than four years of the conflict. Host President Emmanuel Macron of France said he'll seek to persuade Trump to continue supporting Ukraine and increase pressure on Russia to help reach a peace agreement. As the US under Trump has cut back aid to Ukraine, France and its European allies are now the biggest providers of military and financial support to Kyiv.

**GOYAL - FRANCE UPI:** Commerce and Industry Minister Piyush Goyal has launched Unified Payments Interface (UPI) at Nice Massena in France. In a social media post, Mr Goyal said that by bringing India's world-class digital payments platform to one of France's premier retail destinations marks another significant step in UPI's global expansion. He added that the initiative showcases India's ability to deliver trusted, seamless, and interoperable digital solutions at scale. The Minister further noted that the launch is strengthening the economic and technological ties between India and France, reflecting the growing depth and ambition of strategic partnership between the two countries.

**SHIVRAJ – KHARIF:** Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan today held a high-level agriculture review meeting in New Delhi and conducted a detailed review of preparations across the country for the Kharif 2026 season. Agriculture Ministry said in a statement that in the context of possible El Niño conditions, he placed special emphasis on increasing cotton production, achieving self-reliance in pulses and advance contingency plans for low-rainfall districts. He gave a clear message that protecting farmers' interests is the government's top priority under the guidance of Prime Minister Narendra Modi. The meeting focused on ensuring that all necessary steps are taken well in advance to safeguard agriculture and farmers from any adverse weather conditions that may arise during the season. Mr Chouhan gave clear directions that full preparations should be made in advance in those districts where there is a possibility of low rainfall or uneven rainfall.

**PHARMACOPOEIA - WHO MEETING:** The Pharmacopoeia Commission for Indian Medicine and Homoeopathy (PCIM&H) is participating in the 5th WHO Expert Meeting on the Development of the International Herbal Pharmacopoeia, being held in China, from today. The Ministry of AYUSH said that the event will bring together distinguished experts from WHO Member States to deliberate on global standards for herbal medicines. Director, PCIM&H, Dr. Raman Mohan Singh is representing the nation as an expert member at the meeting. The Ministry also said that India's active participation in the meeting reflects the country's growing leadership in the field of traditional and herbal medicine and reinforces its commitment to advancing evidence-based global healthcare. It

added that the initiative also marks a significant step towards harmonizing the standards of traditional Indian medicine with international benchmarks for quality, safety and purity, while fostering alignment with leading global pharmacopoeias.

Ahead of the re-examination of National Eligibility Cum Entrance Test (NEET) UG 2026 which is scheduled for 21st June, the government has restricted online messaging and social media app Telegram till the 22nd of this month. The National Testing Agency (NTA) has welcomed the decision. In a statement, the NTA said that the platform has also been directed to disable the message-editing feature for already-posted messages until 30th of this month.

**HOME CENSUS:** The field operations for the Houselisting and Housing Census (HLO) under Phase-I of Census 2027 have commenced today in Himachal Pradesh following the completion of the Self-Enumeration period. The Ministry of Home Affairs said that the house-to-house visits by Enumerators will continue in the state till 15th of the next month. It added that the Self-Enumeration facility has commenced in Kerala and Nagaland and will remain available till 30th of this month.

**DDWS-PEYJAL SAMVAD:** The Department of Drinking Water and Sanitation (DDWS) today organised the 9th edition of the District Collectors' Peyjal Samvad through video conferencing. It brought together senior officials, District Collectors, Deputy Commissioners, and Mission Directors of State and Union Territories Jal Jeevan Mission (JJM), to deliberate on accelerating the implementation of JJM 2.0 and sharing of best practices.

**EVE. FIFA WORLD CUP:** In the FIFA World Cup 2026, France will take on Senegal in a Group I clash at New Jersey in United States tonight. The match is scheduled to begin at 12:30 AM Indian Standard Time. In another fixture, Norway will face Iraq in a Group I encounter at Boston Stadium. The match will kick off at 3:30 AM IST.